
# జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ-కథల పోటీలో



ఢబ్ ఢబ్ ఢబ్

రాయి కంటుకున్న బట్టల మురికి జారుతున్నది

కిర్ కిర్ కిర్

గిలక పేగులు తెగేలా అరుస్తున్నది

బడ బడ శబ్దంతో బాల్చిలో నీళ్ళు కురుస్తున్న శబ్దం

రెండు కాళ్ళు ముడుచుకుని చలికి సన్నగా ఒణుకుతూ వేపపుల్ల వెంకట్రావ్ నోట్లో నలుగుతున్నది,

కళ్ళు చూస్తున్నాయ్ లేత అందాలను

ఆ అందాలు ఇంకా మొగ్గ రూపంలోనే వున్నాయ్

# తృతీయ బహుమతి పొందిన కథ

మొగ్గ-పార్వతి
వయస్సు-పదమూడు
వృత్తి-పనిపిల్ల
తల్లి-రంగమ్మ
తండ్రి-పున్నయ్య
తండ్రి వృత్తి-రిక్షా తోలడం
తల్లి వృత్తి-ఓ నాలుగిళ్ళలో పాచి పనిచెయ్యడం
ఆ ఇంటి యజమాని-వెంకట్రావ్



యజమానురాలు-రాజేశ్వరి

రాజేశ్వరి కిటికీలోనుంచి దొడ్డికి చూస్తున్నది

ఎత్తుపాటి అరుగుమీద కూర్చుని వెంకట్రావ్ కసిగా వేపపుల్లను నములుతూ వున్నాడు. అతని కనులు తన కెదురుగా కొద్దిదూరంలో బట్టలుతుకుతున్న పార్వతిని చూస్తున్నాయ్. వంగినపుడు వదులుగా వున్న జాకెట్‌లోనుండి చిన్న సంచలనం. పదహారు సంవత్సరాల అందాలు పదమూడులోనే వచ్చినట్లున్నాయ్. లంగాను మోకాళ్ళపైకి లాగి వెనక్కి గోచి పెట్టేసింది.

ఉదయపు ఎండ లేత పిక్కలను మెరిపిస్తున్నది.

పళ్ళతో మదం మరచి వేపపుల్లను కసకస నమలుతున్నాడు వెంకట్రావ్.

లేచాడు వెంకట్రావ్.

పార్వతి వెనకగా నిలబడ్డాడు.

"తొందరగా కానీ" పిరుదులమీద ఓ చరుపు చరిచి అసహ్యంగా నవ్వేడు.

కిటికీ అవతల రాజేశ్వరి పళ్లు పటపట మన్నాయ్.

చేద బావిలో వేశాడు.

"బాల్చీ పట్రా"

"నే తోడతా నయ్యగోరూ"

"పట్రావే పిల్లా. ఎన్ని తోడగలవ్" వేపపుల్ల అవతల పారేశాడు.

"కిర్....కిర్....కిర...."

గిలక పేగులు తెగేలా అరుస్తున్నది.

వెంకట్రావ్ నీళ్లు పోస్తున్నాడు.

పార్వతి బావిదగ్గర బాల్చీలో గుడ్డలు పూడిస్తున్నది.

బాల్చీలో పోస్తూ కాస్త విసురుగా నీళు పోశాడు

జాకెట్ ముందుభాగం తడిసింది.

"అరెరె .. నీళ్ళు పడ్డాయ్" వెంకట్రావ్‌లో ఆత్రుత.

చేత్తో గుండెలమీద తుడిచేడు.

సిగ్గుతో ముడుచుకుపోయింది మొగ్గ.

ఏదో తృప్తి అతగాడిలో.

కిటికీ వెనుక అసహనంగా రాజేశ్వరి కదిలింది.

"ఏమండీ కాఫీ" కోపంగా అన్నది పెద్దగా,

"వస్తున్నాలే. అక్కడ తగలేయ్" విసుగ్గా వెంకట్రావ్.

వేడిగా కాఫీ త్రాగి సిగరెట్ వెలిగించి మళ్ళీ బయటకు వచ్చాడు.

"అన్నంలోకి ఏం చెయ్యమంటారు" కోపంగా అడిగింది అతని మొఖంలోకి చూస్తూ,

"ఏదో ఒకటి తగలేయ్" తనని పూర్తిగా చదివేసింది ఉదయంనుండి అని గమనించిన వెంకట్రావ్ కోపంగా ముందుకు కదిలాడ.

దానిమ్మచెట్టుకు ఒకే కాయ.

దానిచుట్టూ ఓ గుడ్డ జాగర్తగా కట్టాడు వెంకట్రావ్ అంతకుముందే చిలకలకు అందకుండా భద్రత.

ప్రాణంలా చూస్తున్నాడు దాన్ని.

చేత్తో తడిమేడు

"పెద్దదవుతున్నది" అనుకున్నాడు మనసులో.

దానిమ్మపిందెనూ, పార్వతినీ రెంటినీ ఒకసారి మార్చి చూసింది రాజేశ్వరి

విసురుగా కదిలింది లోనికి.

ం ం ం

రాజేశ్వరి మంచంమీద పడుకుని ఆలోచిస్తున్నది. తన చిన్నతనం మెదిలింది ఆమెలో.

మామయ్య గుర్తుకు వచ్చాడు. అత్తయ్య కూడా గుర్తుకు వచ్చింది. అమ్మకూడా గుర్తుకు వచ్చింది. తనకప్పుడు పదమూడేళ్ళ వయస్సు. తన భర్త పసిపిల్ల పార్వతిపట్ల ఎలా ప్రవర్తించేవాడో తన మామయ్య పరమేశ్వరరావు ప్రవర్తనా అంతేనని పించింది రాజేశ్వరికి. తనకింకా ఏమీతెలీదు. అత్తయ్య వంటింట్లో వున్నప్పుడు అమ్మ ఏదో పనిలో వున్నప్పుడు తనని గదిలోకి పిలిచేవాడు. నవ్వించేవాడు. బుగ్గలు నిమిరేవాడు. చక్కిలిగిలి పెట్టేవాడు నవ్వుతూ. తనకి అసహ్యం, రోత, కోపం కలిగేవి. భయం వేసేది. తప్పించుకోను పరిగెట్టేది తను-లోపలికి. మామయ్యంటే తనకెంతో భయం వేసేది. తన తండ్రి చనిపోవడంతో వేరే గతిలేక ఆ ఇంట్లో చేరవలసి వచ్చింది తనూ, అమ్మ.

ఇంకా ఇప్పటికీ గుర్తుకు వుంది తనకి ఓరోజు సంఘటన.

బట్టలు కొనుక్కోవాలని అత్తయ్య అడగడం, మామయ్య అమ్మని తోడిచ్చి పంపడం.

తనకి భయంగానే వుంది.

నేనూవస్తా బజారుకంటూ గొడవ చేసింది.

మామయ్య అరిచాడు వద్దని.

అమ్మా అత్తయ్యా ఇద్దరికీ మామయ్య అంటే ఎంతో గౌరవం.

## రచయిత పరిచయం



వయస్సు: ఇరవై ఏడు సంవత్సరములు

జన్మస్థలం: బాపట్ల

ప్రస్తుత నివాసం: గుంటూరు

చదువు: బి. ఎ.

వృత్తి: విద్యాబోధన-గుంటూరు ఎడ్యుకేషనల్ సెంటర్‌లో.

రచనలు: వివిధ పత్రికలలో అరవై కథలకు పైగా ప్రచురణ జరిగినవి.

దాదాపు రెండున్నర సంవత్సరముల తరువాత తిరిగి మొదటిసారిగా వ్రాసిన నా కథకు 'జ్యోతి-భాగ్యలక్ష్మి స్టేట్ లాటరీ' వారు తృతీయ బహుమతి ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు. నాకెంతో ఆప్తులైన ప్రముఖ రచయిత డాక్టర్ పరుచూరి రాజారామ్‌గారికి ఈ కథ అంకితం.

-రెంటాల హనుమత్ ప్రసాద్

వాళ్ళకి తెలియదుకదా అతని బుద్ధి.

"ఇంట్లో వుండు తల్లీ ఇప్పుడే వచ్చేస్తాంగా" అన్నారు.

మావయ్య "ఎందుకే నేనంటే అంత భయం" అని వాళ్లు వెళ్ళేక అనేసి నవ్వి ఏమీ ఎరుగనట్లు తన గదిలో కూర్చుని ఏదో వ్రాసుకోసాగేడు.

తనకి కాస్త ధైర్యమేసింది.

వాళ్లొచ్చేలోపు స్నానం చేద్దాంగదా అని బాత్ రూమ్ లోకి వెళ్ళింది తను. ఎప్పుడొచ్చేడో తను సబ్బు నురగను మొహానికి పెట్టుకుని తోముకుంటుంటే, మొహం మీద సబ్బు కడుక్కొని కళ్ళు తెరిచేసరికి ఎదురుగా నవ్వుతూ నిలబడి వున్నాడు మావయ్య. గజగజ వణికిపోయింది భయంతో. సిగ్గుతో ముడుచుకుపోతుంటే దగ్గిరగా వచ్చి భుజం మీద చేతులువేసి పైకి లేపాడు తనని. తన కానాటి తన పరిస్థితి తలుచుకుంటుంటే ఈరోజుకూ అసహ్యం వుడుతున్నది. "ఎంత అందంగా వున్నావే" అంటూ తనని గట్టిగా వాటేసుకుని బుగ్గలు కొరికేడు. నోట్లో నోర పెట్టేశాడు. గింజుకుంటూ పెద్దగా ఏడ్చేసింది తను మావయ్యకు భయం వేసింది కాబోలు వెంటనే తనని వొదిలేసి బయటకు వెళ్ళిపోయాడు. తరువాత కొంత సేపటికి తన దగ్గరకు వచ్చాడు. తను బెక్కుతూ భయంగా చూసింది. అత్తయ్యకూ మీ అమ్మకూ చెప్పేవంటే చంపేస్తానని బెదిరించాడ. తను చెప్పనని తల అడ్డంగా త్రిప్పింది. సాయంత్రం బట్టలు కొనిపెడతానని ఆశచూపించబోయేడు. ఇంతలో అమ్మావాళ్లు రావడం జరిగింది. తరువాత కొద్దిరోజులకు అక్కయ్యా బావ రావడం మాఊళ్ళో చదివిస్తానని అనడం, మావయ్య వద్దనడం తను గొడవచేసి అక్కయ్యతో వెళ్ళిపోవడం జరిగింది. తరువాత అక్కా బావా ఇద్దరూ పెళ్ళిచేసి తన్ని ఓ ఇంటిదాన్ని చేయడం అంతా గుర్తు కొచ్చింది

"అమ్మగోరు ఇంటి కేళ్ళన్నా"

"చావు" కోపంగా అన్నది రాజేశ్వరి.

"ఏంచేసింది అది" కోపంగా అంటూ లోనికి వచ్చాడు వెంకట్రావ్

ఛీత్కారంగా చూసి ప్రక్కకు ఒత్తిగిల్లింది రాజేశ్వరి.

'హు' విసురుగా బయటకు నడిచాడు వెంకట్రావ్.

o o o

"ఏమేవ్ ఇది పెద్దదవుతున్నది. ఓన్నాళ్ళోజుల్లో కోసేస్తా" సంతోషంగా చూస్తూ మురిసి పోతున్నాడు వెంకట్రావ్ దానిమ్మ చెట్టు క్రింద నిలబడి.

దానిమ్మ కాయ వంక చూస్తున్నది పార్వతి ఆశ్చర్యంగా.

"నిన్నే. చూసేవా" మరోసారి దాన్ని భద్రంగా చేత్తో తడుముతూ అన్నాడ.

"చూసేను"

"నీకు సంతోషంగా లేదా" కోపంగా అన్నాడు వెంకట్రావ్.

"లేదు" పార్వతి వంక చూస్తూ అన్నది.

భార్య చూపుల్లోని అర్థం, మాటల్లోని క్రూరత గ్రహించేడు వెంకట్రావ్.

"ఆడబుద్ధి" నవ్వేడు కసిగా.

"కాదు. అది మీ వెధవబుద్ధి" విసురుగా లోనికి వెళ్ళిపోయింది రాజేశ్వరి.

పళ్ల బిగువున వచ్చే దుఃఖాన్ని ఆపు కుంటూ వుండిపోయింది. కొంత సేపు అలా ఏ ఆలోచనా లేకుండా పడుకున్న రాజేశ్వరిని తిరిగి ఆలోచనలు ముసురు కున్నాయి.

తను అక్కా బావా వాళ్ళ ఇంట్లో వున్నప్పుడు వాళ్ళింటి తాలూకు తాత గారు గుర్తుకొచ్చేడు.

"రావే మనవరాలా" అంటూ బోసి నోటితో పిలిచేవాడు.

"ఏంటి తాతగారూ" అంటూ తను వెళ్ళేది.

"ఇలా కూర్చోవే పిల్లా!" అంటూ మంచంమీద దగ్గరగా కూర్చోబెట్టుకుని తన బుగ్గలు పుణికేవాడు.

"బాగా చదువుతున్నావా" అనేవాడు. బుగ్గమీద ముద్దుపెట్టుకునేవాడు. నవ్వుతూ పిర్ర గిల్లేవాడు. తను నవ్వేది అమాయకంగా. ఒకరోజు ఎవరూ లేనప్పుడు గుండెలమీద చెయ్యి వేసి "పెద్దదానివవుతున్నావ్. నిన్ను పెళ్ళాడతానే" అంటూ నవ్వేడు.

తను సిగ్గుతో చచ్చినంత పనై ఇంట్లోకి పరిగెత్తుకెళ్ళి అమ్మతో చెప్పేసింది. "ఆయన నన్ను పెళ్ళిచేసుకుంటా నన్నా"డని. అది విని అమ్మ నవ్వింది. అక్కకూడా నవ్వేసి "తాతగారు కదే. అలానే అంటారు. సరదా మనిషి ఆయన" అంటూ.

"నా బొంద సరదా" అని తిట్టుకుంటూ ఆనాటినుండి ఆ ముసలాడి దగ్గరికి వెళ్ళేది కాదు తను.

తనకు తటస్థపడ్డవాళ్ళంతా ఇలాంటి మనస్తత్వాలు కలిగినవారే. తన చిన్నతనంలో మామయ్య ప్రవర్తన, ఇంటి తాతగారి ప్రవర్తనా చెప్పేది తను కాలేజీలో చదివే రోజుల్లో తన స్నేహితురాళ్ళకు. వాళ్ళకిలాంటి సంఘటనలతో పరిచయమేమైనా వుందా అని కనుక్కునేది. వాళ్ళలో కొంతమంది తనకి దగ్గరయ్యేరు ఇలాంటి అనుభవాల్లో. ఇంటి పక్క వాళ్ళు చూసే చూపుల్లో, మాట్లాడే అర్థాల్లో, తాకేటప్పుడు. ఏకాంతంగా ప్రవర్తించేది. కుర్రకారు సంగతి సరేసరి.

తనకో స్నేహితురాలు చెప్పింది వాళ్ళింటి ప్రక్కన ఒకతను వున్నాట్ట వయస్సు నలభై పైనే వుంటాయట. ఎదురైన ప్రతి ఆడపిల్లను ఆప్యాయంగా పలకరించి పేరు, చదువూ కనుక్కొని వెళ్తూ వెళ్తూ కాజువల్‌గా భ్రమింపజేసేటట్లు "మీ నాన్నగారిని అడిగేనని చెప్పు" అంటూ భుజం నొక్కి ఓసారి కళ్ళలోకి లోతుగా చూసి వెళ్ళేవాట్ట. తనకి కోపం ఆశ్చర్యం కలిగేవట

మొత్తం మీద చాలా మంది "ఇదే జాతి" అని దృఢపరుచుకుంది తను.

అలాగే కొద్దిసేపు ఆలోచిస్తూ వుండిపోయిన రాజేశ్వరి లేచి బాత్‌రూమ్ దగ్గరికి నడిచింది.

అక్కడ తన భర్త అంట్లు తోముతున్న పార్వతిలో ఏదో చెబుతూ బుగ్గలు పిండుతున్నాడు. అసహ్యంగా నవ్వుతూ.

తనని చూసి చప్పున అవతలికి వెళ్ళిపోవడంతో విసురుగా నేలను తన్ని తిరిగి మంచం మీద పడిపోయింది రాజేశ్వరి. ఉప్పెనలా వచ్చిన దుఃఖాన్ని ఆపుకోవడం చేతకాలేదు ఈసారి

ο ο ο ο

## జ్యోతి చందాదారులకో విజ్ఞప్తి

అనేక చందాదారులకు అనేక బెస్ట్ విషెస్-

ఏప్రిల్ మొదటి తేదీవరకు మాకు చేరిన చందాదారులకి మాత్రమే సంవత్సర చందా 40 రూ లు వర్తిస్తుంది,

ఏప్రిల్ మొదటితేదీ తరువాత వచ్చే చందాదారులకి మాత్రం యధాప్రకారం సంవత్సర చందా 60 రూ.లుగా గమనించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాం.

జ్యోతి


"ఈరోజు పార్వతి రాలేదేం" వెంకట్రావ్ ఆశ్చర్యంగా అడిగేడు భార్యను.

"రాలేదు"

"ఎందుకని?"

"తెలీదు"

"నిజంగా తెలీదా"

"...."

"ప్రక్కనే కదా ఇల్లు. కనుక్కొని వస్తాను. నీవనలే చేసుకోలేవు" నవ్వేడు వెంకట్రావ్,

"అవసరం లేదు"

"అదేం"

"అదిరాదు"

"ఎందుకని" కోపంగా అడిగాడు.

"పెద్దదయ్యింది"

"వ్వాట్"

భర్త మొహంలోని ఆశ్చర్యాన్ని సంతోషాన్ని చూసి అసహ్యించుకుంది రాజేశ్వరి.

పెళ్ళయిన వెంటనే మనకి ఓ ఆడపిల్ల పుట్టివుంటే ఇలాంటి వేడుక మనింట్లోనూ జరిగేది భర్త కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అనేసింది.

"షటప్" అంటూ విసురుగా దొడ్లోకి వెళ్ళిపోయాడు వెంకట్రావ్. వెళ్ళిదానిమ్మ చెట్టు దగ్గిర నిలబడ్డవాడు కాస్త చెట్టు వంక చూసి అదిరిపడి పెద్దగా అరిచాడు "ఏయ్‌నిన్నే"

భర్తను గమనిస్తూ వుండిపోయిన రాజేశ్వరి నిర్లిప్తంగా అతని దగ్గరకు నడిచింది. కోపంతో ఒణికి పోతున్నాడు వెంకట్రావ్. వళ్లు పటపటలాడిస్తూ అడిగేడు. "చెట్టుకు కాసిన కాయనేంజేశావ్" అంటూ.

"నేనే త్రెంచి బయట పారేశాను"

అంతే-రాజేశ్వరి చెంప ఛెళ్లుమంది. ముందుకు తూలి ప్రక్కనే వున్న గోడకు తగిలి క్రింద చతికిలబడింది, నివ్వులు చెరుగుతున్న భర్త కళ్ళలోకి చూసి నీరసంగా నవ్వింది రాజేశ్వరి. ★

**రెంటాల హనుమత్ ప్రసాద్**